www.PapaCambridge.com

UNIVERSITY OF CAMBRIDGE INTERNATIONAL EXAMINATIONS
General Certificate of Education Advanced Level

**TELUGU** **9690/04**

Paper 4 Texts **October/November 2009**

**2 hours 30 minutes**

Additional Materials: Answer Booklet/Paper

*3012278301*

**READ THESE INSTRUCTIONS FIRST**

If you have been given an Answer Booklet, follow the instructions on the front cover of the Booklet.
Write your Centre number, candidate number and name on all the work you hand in.
Write in dark blue or black pen.
Do not use staples, paper clips, highlighters, glue or correction fluid.

Answer any **three** questions, each on a different text. You must choose one from Section 1, one from Section 2 and one other.
Write your answers in **Telugu** on the separate answer paper provided.
Dictionaries are **not** permitted.
You may **not** take set texts into the examination.
You should write between 500 and 600 words for each answer.
You are advised to divide your time equally between your answers.

At the end of the examination, fasten all your work securely together.
All questions in this paper carry equal marks.

**ఈ సూచనలను ముందుగా చదవండి.**

మీకిచ్చిన ప్రత్యుత్తర పత్రంలోని ముఖపత్రం మీది. సూచనలను పాటించండి.
నిర్దేశించినస్థలాల్లో మీ ప్రత్యుత్తరపత్రాలన్నిటిమీద మీపేరు, కేంద్రం సంఖ్య, అభ్యర్థి సంఖ్య రాసి నింపండి.
ముదురు నీలం లేదా నలుపురంగు సిరాకలాలనే వాడండి.
స్టేపిల్సు, పేపరు క్లిప్పులు, హైలైటర్లు, గ్లూ లేదా చెరుపుడు ద్రవాలు వాడకండి.

**మొదటి విభాగంలో** ఒక ప్రశ్నను, **రెండోవిభాగంలో** ఒక ప్రశ్నను, రెండువిభాగాలనుండి మరొక ప్రశ్నను, వేర్వేరుపాఠ్యాలకు చెందినవాటిని ఎన్నుకొని, మొత్తం **మూడు** ప్రశ్నలకు జవాబులు రాయండి.
విడిగా అందించిన ప్రత్యుత్తర పత్రంలో మీ జవాబులను **తెలుగు**లో రాయండి.
పదకోశాలకు అనుమతి **లేదు**.
పాఠ్యగ్రంథాలను పరీక్షగదిలోనికి తీసుకురాకూడదు.
మీరు రాసే ప్రతి జవాబు 500 పదాలకు తగ్గకుండా, 600 పదాలకు మించకుండా ఉండాలి.
ఇచ్చిన కాలవ్యవధిని అన్ని ప్రశ్నలకు సమంగా విభజించుకొని జవాబులు రాయండి.

పరీక్షకాగానే ప్రత్యుత్తర పత్రాలన్నిటినీ ఒకటిగా గుదికూర్చి కట్టండి.
ఈ ప్రశ్నాపత్రంలో ప్రశ్నలన్నిటికీ గుణములు సమానము.

This document consists of **5** printed pages and **3** blank pages.

DC (SLM/TL) 16472/1
© UCLES 2009

UNIVERSITY *of* CAMBRIDGE
International Examinations

www.PapaCambridge.com

## విభాగం 1

కింది ప్రశ్నలలో (అ) **లేదా** (ఆ) అనే వాటిలో ఏదో **ఒక ప్రశ్నకే** జవాబు రాయండి.

1 **మొల్ల రామాయణము**, బాలకాండము:

సీ. ఇది పర్వతాకార మీ విల్లు కనువిచ్చి
  తేఱి చూడఁగ రాదు దేవతలకు
నటుగాక మును శేషకటకుని ధనువంట
  హరుఁడె కావలెఁ గాక హరియుఁ గాక
తక్కిన వారికిఁ దరమె యీ కోదండ
  మెత్తంగఁ దగు చేవ యెట్లు గలుగు
దీని డగ్గఱ నేల దీని కోడఁగ నేల
  పరులచే నవ్వులు పడఁగ నేల
గుఱుతు సేసియుఁ దమ లావు కొలఁదిఁ దామె
తెలియవలెఁ గాక యూరక తివుర నేల?
యొరుల సొమ్ములు తమకేల దొరకు ననుచుఁ
దలఁగి పోయిరి రాజనందనులు గనుచు.

**(అ)** ప్రశ్న :
ఈ పాఠ్యంలో కవయిత్రి శివధనుస్సును చూసిన రాజకుమారులు "ఒరుల సొమ్ములు తమకేల దొరకు ననుచుఁ దలఁగి పోయిరి" అనటంలోని ఔచిత్యాన్ని గురించి చర్చించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :
మొల్ల కవితా గుణాలను మీరు చదివిన పాఠ్యభాగం ఆధారంగా వివరించండి. [25]

www.PapaCambridge.com

2 **నన్నయ**, ఆంధ్రమహాభారతము, ఆదిపర్వము :

మ. అవనీ చక్రము పాదఘాతహతి నల్లాడంగ నత్యుగ్ర భై
రవ హుంకార రవంబునన్ వియదగారం బెల్ల భేదిల్లఁ బాం
డవ కౌరవ్య గదాభిఘట్టన మకాండ ప్రోత్థమై భావి పాం
డవ కౌరవ్య రణాభిసూచన పటిష్ఠం బయ్యె ఘోరాకృతిన్.

**(అ)** ప్రశ్న :

పాండవ–కౌరవుల అస్త్రవిద్యా ప్రదర్శన "భావి పాండవ కౌరవ్య రణాభిసూచన పటిష్ఠం బయ్యె" అని నన్నయ వర్ణించటంలో రాబోయే కాలంలోని కథాంశం సూచించినట్లు అయింది : ఈ అభిప్రాయాన్ని సమీక్షించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

నన్నయ చిత్రించిన భీమార్జునుల ప్రతాపాన్ని మీ పాఠ్యభాగం ఆధారంగా వివరించండి. [25]

www.PapaCambridge.com

**3** **దేవులపల్లి కృష్ణశాస్త్రి**, స్వేచ్ఛాగానము :

నవ్వివోదురుగాక నాకేటి సిగ్గు?
నా యిచ్ఛయే గాక నాకేటి వెఱపు?
కలవిహంగము పక్షములఁ దేలియాడి
తారకామణులలోఁ దారనై మెలసి
మాయమయ్యెదను నా మధుర గానమున
నవ్వివోదురుగాక నాకేటి సిగ్గు?
మొయిలు దోనెల లోనఁ బయనంబు బోనర్చి
మిన్నెల్ల విహరించి మెఱుపునై మెఱసి
పాడుచుఁ జిన్కునై పడిపోదు నిలకు
నవ్వివోదురుగాక నాకేటి సిగ్గు?

**(అ)** ప్రశ్న :

దేవులపల్లి కృష్ణశాస్త్రి "నవ్వివోదురుగాక నాకేటి సిగ్గు? నా యిచ్ఛయే గాక నాకేటి వెఱపు?" అనటాన్ని మీ పాఠ్యభాగం ఆధారంగా సమర్థించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

దేవులపల్లి కృష్ణశాస్త్రి ఈ కవితా ఖండికలో ప్రకటించిన స్వేచ్ఛాప్రియత్వాన్ని వర్ణించండి. [25]

www.PapaCambridge.com

## విభాగం 2

**4** **బలివాడ కాంతారావు**, పొడు కల:

**(అ)** ప్రశ్న :

'పొడు కల' కథలో చివరికి కథకుడు ''ఈ కల గురించి ఇంకెవరికీ చెప్పకూడదని నిర్ధారించుకుని వెళ్ళిపోయాను.'' అన్న మాటలకు ఆధారమైన విషయాన్ని తెలపండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

'పొడు కల' కథలోని ఇతివృత్తాన్ని వివరించి, ఈ కథకు 'పొడు కల' అనే శీర్షిక ఎట్లా తగి ఉన్నదో తెలపండి. [25]

**5** **కొడవటిగంటి కుటుంబరావు**, చదువు:

**(అ)** ప్రశ్న :

సుందరం బాల్యంలో సాగిన చదువును రచయిత వర్ణించిన విధానాన్ని వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

చదువు నవలలో చిత్రించబడిన సీతమ్మ పాత్రను పరిచయం చేయండి. [25]

**6** **ఇందిరా పార్థసారథి**, కథ చెప్పిన నిజం:

**(అ)** ప్రశ్న :

కథ చెప్పిన నిజం నాటకంలో వాసంతి మనస్తత్వాన్ని చిత్రించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

కథ చెప్పిన నిజం నాటకంలోని ఇతివృత్తాన్ని పరిచయం చేయండి. [25]

BLANK PAGE

www.PapaCambridge.com

**BLANK PAGE**

www.PapaCambridge.com

**BLANK PAGE**

www.PapaCambridge.com

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

University of Cambridge International Examinations is part of the Cambridge Assessment Group. Cambridge Assessment is the brand name of University of